క్లుప్తంగా

ప్లీనరీ విజయవంతం



మహబూబాబాద్: పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 25న జిల్లా కేంద్రంలోని ఆర్తి గార్డెన్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ప్లీనరీ విజయవంతమైందని, అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మాట్లాడారు.. రాబోయే ఎన్నికల్లో 119 అసెంబ్లీ స్థానాల్లో 100 పైగా బీఆర్ఎస్ కైవసం చేసుకుని మూడో సారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, నాయకులు వెంకన్న, రవి, రాజు, గోపి, రఘు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి



నెహ్రూసెంటర్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆశ కార్యకర్తలు ముందుండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ అంబరీష అన్నారు. జిల్లా వైద్యాధికారి సూచన మేరకు జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో ఆశ కార్యకర్తలకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. గొంతు, ముక్కు, నోరు, చెవి, కంటి సమస్యలపై ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ సక్కుబాయి, సూపర్‌వైజర్లు సరోజ, విజయలక్ష్మి, పద్మ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థినికి బంగారు పతకం



నెహ్రూసెంటర్: ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య పాఠశాల ఆరో తరగతి విద్యార్థిని పిల్లి శ్రీహాస్య జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం పొందగా డీఈఓ పి.రామారావు చేతుల మీదుగా బుధవారం బంగారు పతకం అందుకుంది. హెచ్ఎం దాసరి మధు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

'ఆరోపణలు చేయడం తగదు'

గార్ల: కారు గుర్తుపై జెడ్పీటీసీగా గెలిచి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సీఎం కేసీఆర్‌పై ఆరోపణలు చేయడం జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మికి తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తే పార్టీ కార్యకర్తలు క్షమించరని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ఎంపీపీ ఎం శివాజీచౌహాన్, రైతుబంధు అధ్యక్షులు పి రాధాకృష్ణ, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, సర్పంచ్‌లు ధరావత్ సక్రు, శంకర్, ఆలయ కమిటీ చైర్మన్ అమర్‌చంద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

దీక్షకు మద్దతు



మహబూబాబాద్ రూరల్: తెలంగాణ సర్కార్ కళ్లు తెరిపించేందుకు హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిరుద్యోగుల కోసం నిరాహార దీక్ష చేస్తున్న వైఎస్సార్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల దీక్షకు వైఎస్సార్ టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోత్ రాములునాయక్ బుధవారం మద్దతు తెలిపారు.

విద్యార్థులకు ప్రయోజనం

తొర్రూరు: పదో తరగతి విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు ప్రయోజనకరంగా ఉంటాయని ఎంఈఓ గుగులోతు రాము, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రి నారాయణ అన్నారు. పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో ఎస్సెస్సీ విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణా తరగతులు ప్రారంభించారు. కార్యక్రమంలో నోడల్ హెచ్ఎం తుమ్మ వెంకటేశ్వర్లు, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు విప్లవ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

డోర్నకల్: సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం ఆధ్వర్యంలో ఈనెల 29న హైదరాబాద్‌లో జరుగుతున్న ధర్నాకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను స్థానిక అశోక్‌భవన్‌లో బుధవారం మల్లేశం ఆవిష్కరించారు. నర్సింహ, మల్లయ్య, కొమరయ్య, లింగస్వామి, పాల్గొన్నారు.

రోడ్లు ఊడుస్తూ వీఓఏల నిరసన



ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 10వ రోజుకు చేరుకుంది. బుధవారం వారు రోడ్లు ఊడుస్తూ నిరసన వ్యక్తం చేశారు.

- గూడూరు/నెల్లికుదురు/బయ్యారం/దంతాలపల్లి/గార్ల

అకాలవర్షం.. ఆగమాగం

కొత్తగూడ: కొత్తపల్లి గ్రామంలో నేలవాలిన వరి



కేసముద్రం: అమీనాపురంలో నేలవాలిన వరిపంటను చూపుతున్న రైతు శ్రీను



కొత్తగూడ: మోకాళ్లపల్లిలో కుప్పకూలిన ఇంటి వద్ద బాధితురాలు





డోర్నకల్: వెన్నారంలో తడిసిన మిర్చి..

పలు మండలాల్లో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో వరిపంటలు నేలవాలాయి. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరిధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. మక్కలు తడిసిపోయాయి. రైతులు తడిసిన మక్కలను ఎత్తి మరోచోట ఆరబోస్తూ నానాపాట్లు పడ్డారు. ధాన్యం కుప్పలు వర్షం నీటిలో మునిగిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. వర్షానికి పాడైన పంటలను నాయకులు పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ రూరల్: తడిసిన ధాన్యం చూపిస్తున్న, భూక్య మురళీనాయక్, రైతులు



మరిపెడ రూరల్: అబ్బాయిపాలెంలో..



బయ్యారంలో వర్షానికి తడిసిన మక్కలు



కురవి: సీరోలులో తడిసిన ధాన్యం చూపిస్తున్న రైతులు



కేసముద్రం: మార్కెట్‌లో తడిసిన మక్కలను చూపుతున్న రైతు శ్రీధర్



గూడూరు: వరిపంటను పరిశీలిస్తున్న ఏఓ రాకేష్, తహసీల్దార్ అశోక్‌కుమార్

'కంటి వెలుగు' ప్రారంభం

మరిపెడ రూరల్: మరిపెడ మండలం తండధర్మారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ గుగులోతు అరుణ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, సర్పంచ్ గుగులోతు లక్ష్మీలక్‌పతి, ఉపసర్పంచ్ సెల, మాజీ సర్పంచ్ బాబునాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ బాలకిషన్, హచ్చు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ దుంపల జమున సమ్మయ్యతో కలిసి జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు యాకయ్య, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం..

బయ్యారం: బయ్యారంలోని గాంధీసెంటర్‌లో బుడియాబాపు హోటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను బుధవారం తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ చలపతిరావు ప్రారంభించారు.

కఠినంగా శిక్షించాలి

పెద్దవంగర: నియోజకవర్గంలో బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే పార్టీ గద్దెలను కూల్చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెదగాని సోమయ్య, లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన జెండా గద్దెను బుధవారం బీజేపీ నాయకులు పరిశీలించారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్లు పూసాల శ్రీమాన్, 'కోటేశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శులు రామ్మోహన్‌రెడ్డి, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట: గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని పలువురు సర్పంచ్‌లు సభలో ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో మిషన్ భగీరథ ఏఈ, డీఈలపై మండిపడ్డారు. వెంటనే గోల్‌బొడ్కుతండా, దుబ్బతండా, చారీతండా, రామన్నగూడెం, జయపురం, ముంగిమడుగు గ్రామాల్లో నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ సక్రమంగా పని చేయాలని అన్నారు. సభలో వివిధ శాఖలపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ టేకుల సుశీల, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, వైస్ చైర్మన్ దేవేందర్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, తహసీల్దార్ వివేక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

గూడూరు: గ్రామాలలో అక్రమ వ్యాపారాలకు పాల్పడినా, పత్రాలు లేకుండా వాహనాలను కల్గినా పట్టుబడిన సమయంలో చర్యలు తప్పవని సీఐ ఎస్కే.యాసిన్ అన్నారు. మండలంలోని గోవిందాపురం, జంగుతండా గ్రామాలలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మొత్తం 55 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాటితో పాటు నాటుసారాకు ఉపయోగించే నల్లబెల్లం 2క్వింటాళ్లు, పటిక 15కిలోలు, గుడుంబా 12లీటర్లు, సరైన పత్రాలు లేకుండా ఉన్న 18 బైక్‌లను సీజ్ చేసి, 1500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. బాధ్యులపై కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో ఎస్సైలు రాణా ప్రతాప్, దిలీప్, నగేష్, ఉపేందర్‌లతో పాటు ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్లు, పీసీలు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిపై విమర్శలు అర్థరహితం

- ఏఐసీసీ ఆదివాసీ విభాగం జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్యనాయక్



మాట్లాడుతున్న బెల్లయ్యనాయక్

మహబూబాబాద్ రూరల్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేసిన విమర్శలు అర్థరహితమని ఏఐసీసీ ఆదివాసీ విభాగం జాతీయ ఉపాధ్యక్షుడు తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బెల్లయ్యనాయక్ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్‌నాయక్ తమ ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. రెడ్యా కుటుంబానికి రాజకీయ బిక్షపెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రస్తుతం ఆయనకు ఓటమి భయం పట్టుకుందని అందువల్లే కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో గుండాలు, దోపిడీలు, భూకబ్జాల రాజ్యం నడుస్తుందని ఆరోపించారు. సమావేశంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు పోతురాజు రాజు, తాళ్లపల్లి జగన్, భూక్య శ్రీను, సునీత రవి, నాయకులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, హెచ్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు

మహబూబాబాద్ రూరల్: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్సై బి.రాంచరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని బయ్యారం మండలం బాలాజీపేటకు చెందిన నిమ్మరబోయిన వీరబాబు తన ద్విచక్రవాహనంపై రెడ్యాల గ్రామంలో సుతారి పని కోసం వెళ్తుండగా ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. బాధితుడి కుటుంబ సభ్యులు మాత్రం ఏదో వాహనం ఢీకొట్టి వెళ్లడం వల్లనే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. వెంటనే రూరల్ బ్లూకోల్ట్స్ పీసీ విజయ్ సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. బాధితుడి తరఫున ఎవరు ఫిర్యాదు చేయలేదని ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి

మహబూబాబాద్ రూరల్: చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ఉత్తర తండా జీపీ పరిధిలో గల గుర్రాలగుట్ట తండాలో చోటు చేసుకుంది. టౌన్ ఎస్సై తేజావత్ రామారావు బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. గుగులోత్ రాజు (24) ఈనెల 21న జిల్లా కేంద్రంలోని కంకరబోర్డ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న మిషన్ భగీరథ నీళ్ల ట్యాంక్ నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అక్కడే చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. మృతుడి తండ్రి గుగులోత్ శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపాడు.

విద్యుత్ షాక్‌తో తీవ్రగాయాలు

గూడూరు: విద్యుత్ సమస్య పరిష్కారం కోసం స్తంభం ఎక్కిన వర్కర్‌కు షాక్ రావడంతో కింద పడి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని అప్పరాజ్‌పల్లి గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అప్పరాజ్‌పల్లికి చెందిన వాంకుడోతు అనిల్ అనే వ్యక్తి గ్రామంలో విద్యుత్ ఉద్యోగి చేతికింద పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి, గాలులకు గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో విద్యుత్ బంద్ చేయించి స్తంభం ఎక్కిన అనిల్ విద్యుత్ వైర్ పట్టుకోవడంతో షాక్ వచ్చింది. వెంటనే అనిల్ శరీరంలో మంటలు వస్తుండగా, తిరిగి విద్యుత్ బంద్ అయింది. అనిల్ కిందపడ్డాడు. ప్రమాదంలో అతని కాలు విరిగి, శరీరం కాలింది. గుర్తించిన గ్రామస్తులు మానుకోట ఏరియా ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి, వరంగల్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

రాయచూర్ ఎన్నికల పరిశీలకుడిగా నెహ్రూనాయక్

డోర్నకల్: కర్ణాటక రాష్ట్ర ఎన్నికలకు సంబంధించి రాయచూర్ రూరల్ ఎస్టీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడిగా డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మాలోత్ నెహ్రూనాయక్ నియమితులయ్యారు. ఆల్ ఇండియా ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శివాజీరావ్ మోజే నుంచి నెహ్రూనాయక్‌కు బుధవారం ఆదేశాలు అందాయి.

అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు

మహబూబాబాద్: అంబేద్కర్ జంక్షన్‌లో నూతన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోగల అంబేడ్కర్ విగ్రహానికి బుధవారం చైర్మన్‌తోపాటు నాయకులు పూలమాలలు వేశారు. ఆ తర్వాత పాత విగ్రహం తొలగింపు పనులు చేపట్టారు. కార్యక్రమంలో కమిషనర్ ప్రసన్నరాణి, డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్, నాయకులు శంకర్, కామ సంజీవరావు, గోపి పాల్గొన్నారు.

యువత స్వశక్తితో ఎదగాలి

పెద్దవంగర: యువత స్వశక్తితో ఎదిగి పలువురికి ఆదర్శంగా నిలవాలని తహసీల్దార్ రమేష్‌బాబు, ఎస్సై రాజు అన్నారు. మండల కేంద్రానికి చెందిన సర్వేయర్ కందుల బుచ్చన్నకు చెందిన డిఫరెన్షియల్ జీపీఎ భూ సర్వేకు సంబంధించిన డిజిటల్ యంత్రాన్ని బుధవారం మండల కేంద్రంలో వారు ప్రారంభించారు.

రూ.50వేల పరిహారం ఇవ్వాలి

నెల్లికుదురు: ఇటీవలే కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాలకు రూ.50వేల పరిహారం వెంటనే విడుదల చేయాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ఇరుగు అనిల్ బుధవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జనసురక్షతో ఆర్థిక భరోసా

బయ్యారం: ఏపీజీవీబీ ఖాతాదారులు జనసురక్ష పథకంలో చేరి సాధారణ, ప్రమాద బీమా చేయించుకోవాలని ఫైనాన్షియల్ లిట్రసీ కౌన్సిలర్ ఎం.ప్రేమ్‌కుమార్ అన్నారు. బుధవారం బయ్యారంలో ఖాతాదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ విజయ్‌కుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



డోర్నకల్: స్థానిక బంకట్‌సింగ్ తండా అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నీరజారాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

విరాళం అందజేత

మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఆనెపురం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపనకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రూ.50వేల విరాళాన్ని గ్రామస్తులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దామెర్ల వీరన్న, ఉపసర్పంచ్ శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల అందజేత

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని వేల్పులసత్యం నగర్ కాలనీలో బుధవారం దైవకృప అనాథాశ్రమంలో కుట్టుమిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ హరికోట్ల హాజరై శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశాడు. కార్యక్రమంలో నిర్వాహకులు బానోత్ లోకేష్ నాయక్, రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు, నాయకులు చిట్టిబాబు, శ్రీనివాస్, దైవజనులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన గాజుల పావని అనే మహిళ కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతుంది. ఈమేరకు బుధవారం లయన్స్‌క్లబ్ సభ్యుడు మామిడి అశోక్ బాధితురాలికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. పాస్ట్ జెడ్పీ చిర్ర యాకాంతంగౌడ్ తన పెళ్లిరోజు సందర్భంగా రూ.2వేల ఆర్థికసాయాన్ని బాధితురాలికి అందజేశాడు.

విజయవంతం చేయాలి

తొర్రూరు రూరల్: మండలంలోని అరిపిరాల గ్రామ శివారులో ఈనెల 29న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, జెడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ కోరారు. బుధవారం వారు మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెలప్‌మెంట్ డైరెక్టర్ వెంకటనారాయణగౌడ్, సర్పంచ్ మమత రెడ్డి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వీఓఏకు వడదెబ్బ

గార్ల: మండల కేంద్రంలో పది రోజులుగా సమ్మె చేస్తున్న వీఓఏల ఇద్దరు గుండాల సురేష్, మనోహర్ ఎండదెబ్బ తగిలి స్థానిక సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నారు. వారిని వీఓఏల సంఘం రాష్ట్ర కార్యదర్శి శోభారాణి, ఉమ, లక్ష్మి, చంద్రకళ, శ్రీను తదితరులు పరామర్శించారు.

ముగిసిన శిక్షణ తరగతులు

మరిపెడ: జిల్లాలోని మరిపెడ, ఉగ్గంపెల్లి, దంతాలపల్లి ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలకు మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయని వైద్యాధికారి గుగులోతు రవికుమార్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వైద్య బృందం రాధకుమారి, సక్రి, శాంత, రమణ, పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలు సక్రమంగా అందించాలి

తొర్రూరు: పేద ప్రజలకు ఆరోగ్య సేవలు సక్రమంగా అందించాలని ఇన్‌చార్జ్ డీపీహెచ్ఎన్ కావేటి మంగమ్మ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు మీరాజ్, నిరంజని, జ్వలిత, సీహెచ్ఓ రుద్రపతి విజయ్‌కుమార్, పీహెచ్ఎన్ మెరీనా, ఎస్‌యూఓ యాకయ్య పాల్గొన్నారు.

పే.. ద్ద చేపలు



డోర్నకల్: మండలంలోని బూరుగుపాడు గ్రామ చెరువులో మత్స్యకారుల వలకు పెద్దచేపలు చిక్కాయి. ఏడు కేజీల నుంచి పది కేజీల బరువు కలిగిన చేపలను సమీప గ్రామాలకు చెందిన వారు కొనుగోలు చేసి తీసుకెళ్లారు.

గుండెపోటుపై అవగాహన

గూడూరు: ఇటీవలి కాలంలో గుండె సంబంధిత అకాల మరణాలు జరుగుతున్నాయని, గ్రామాలలో ఎవరైనా గుండె నొప్పి ప్రమాదానికి గురైతే వెంటనే వారికి అవసరమైన వైద్యసేవలను అందించాలని వైద్యులు రాంబాబు, యమున అన్నారు. మండలంలోని భూపతిపేట రైతు వేదికలో బుధవారం మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, రెవెన్యూ సిబ్బందికి సీపీఆర్‌పైన తీగలవేణి, అయోధ్యపురం పీహెచ్‌సీల ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంపీడీఓ రోజారాణి, కరణ్‌సింగ్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

పెద్దవంగర: ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకొనేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. ఉపాధిహామి పథకంలో రోజుకు రూ. 257నుంచి రూ.272 వరకు కూలి రేట్లను ప్రభుత్వం పెంచినట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఉపాధికార్డులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నెహ్రూసెంటర్: ఉపాధిహామీ పథకం కూలీల సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్నచంద్రన్న బుధవారం తెలిపారు. ఈనెల 26నుంచి 30వ తేదీ వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ పథకంపై సర్వే నిర్వహించి ఆందోళనలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో వెంకటేశ్వర్లు, వీరన్న, కట్టయ్య, సమ్మన్న, కొమురయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నెల్లికుదురు: మేచరాజుపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



కురవి: సీరోలులో ప్రారంభిస్తున్న ఎంపీపీ పద్మావతి



తొర్రూరు రూరల్: కంఠాయపాలెంలో..



మహబూబాబాద్ రూరల్: కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

జిల్లా వ్యాప్తంగా బుధవారం పలు మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. నెల్లికుదురులో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ప్రారంభించాడు. అనంతరం మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. - సాక్షి నెట్‌వర్క్

జాగ్రత్తలు తీసుకోవాలి

పెద్దవంగర: మారుతున్న వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ రమేష్ బాబు రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

అధికారులకు సమ్మె నోటీసు

గార్ల: పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఎంపీడీఓ రవీందర్, ఎస్సై బానోత్ వెంకన్న, ఎంపీఓ రజినీలకు సమ్మె నోటీసులను అందజేశారు. కార్యక్రమంలో కిషన్‌నాయక్, రాజేందర్, అభిలాష్, రమేష్, కిరణ్, వెంకటేష్, శ్రీను, సరిత, లలిత పాల్గొన్నారు.